

# మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘనంగా సన్మనం.

## మండల అధ్యక్షుడిని సన్మానిస్తున్న జిల్లా కార్యవర్గం

**మునిపల్లి,అక్టోబరు 2(ప్రజాజ్యోతీ):**
మునిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్.సురేష్ ను జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి వివిధ దినపత్రికల జిల్లా స్టాఫర్లు, జిల్లా కార్యవర్గంతో కలిసి ఘనంగా సన్మానించారు.

వివరాలు 2లో




# సంగారెడ్డి మెదక్

శనివారం 03 అక్టోబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:09




# వర్షాభావంతో పత్తి దిగుబడి పతనం



- ఎకరానికి 106 కిలోలే దిగుబడి.. రూ.1.20 లక్షల పెట్టుబడి
- కౌలు రైతులకు తప్పని నష్టాలు.. రాయికోడ్ ను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్

**రాయికోడ్ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):**
వర్షాభావ పరిస్థితులతో పత్తి రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు.పంట సాగు ప్రారంభంలో వర్షాలు కురవడంతో ఆశలు పెట్టుకున్న రైతులకు ఆ తర్వాత వర్షాలు లేకపోవడంతో నిరాశే మిగిలింది.వర్షాలు లేక పత్తి పంట ఎదుగుదల తగ్గిపోవడంతో దిగుబడి భారీగా పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయికోడు గ్రామానికి చెందిన చితారి బేతయ్య అనే కౌలు రైతు మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశారు. తొలుత వర్షాలు కురవడంతో పంట బాగానే వస్తుందని ఆశించారు.అయితే అనంతరం వర్షాలు లేకపోవడంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బ తింది.ప్రస్తుతం రెండు రోజులుగా పత్తి ఏరుతున్న బేతయ్య ఇప్పటివరకు ఎకరన్నర పంట నుంచి పత్తిని తీసినట్లు తెలిపారు.

మిగతా 2 లో

# గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి

## -ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:**
మహాత్మా గాంధీజీ ఆశయాలను ఆచరిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న గాంధీజీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ సత్యం, అహింస, ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం వంటి విలువల కోసం చేసిన పోరాటం నేటికీ ప్రతి ఒక్కరికీ స్పూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ కలలుగన్న సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది వంటిదని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు దానిని పరిరక్షించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.

మిగతా 2 లో




# జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇవ్వాలి..

- సంగారెడ్డిలో టియుడబ్ల్యూజె -143 ఆధ్వర్యంలో 'ఉత్తరాల ఉద్యమం'
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డుల ద్వారా నిరసన తెలిపిన జర్నలిస్టులు
- అక్రిడిటేషన్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్
- సంగారెడ్డిలో భారీ సంఖ్యలో తరలివచ్చిన జిల్లా జర్నలిస్టులు

02

# వర్షాభావంతో పత్తి దిగుబడి పతనం

మొదటిపేజీ తరువాయి

ఎకరన్నరలో ఇప్పటివరకు వచ్చిన పత్తి దిగుబడి క్వింటాల్ 60 కిలోల వరకు మాత్రమే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సాధారణంగా ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వాపోయారు.

### రూ.1.20 లక్షల పెట్టుబడి

మూడు ఎకరాల పత్తి సాగుకు కౌలు ఖర్చుతో కలిపి ఇప్పటివరకు సుమారు రూ. 1.20 లక్షల వరకు పెట్టుబడి పెట్టినట్లు బేతయ్య తెలిపారు.విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు,కూలీల ఖర్చులతో పాటు భూమి కౌలు కూడా చెల్లించాల్సి వచ్చిందన్నారు.ఇంత పెట్టుబడి పెట్టినప్పటికీ వర్షాలు లేక పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు.

### మండలవ్యాప్తంగా ఇదే పరిస్థితి

రాయికోడు మండలంలోని అనేక గ్రామాల్లో పత్తి రైతుల పరిస్థితి కూడా ఇలాగే ఉందని రైతులు చెబుతున్నారు.వర్షాలు సకాలంలో పడకపోవడంతో పత్తి పంటలు ఎండిపోయి,కాయలు సరిగా తయారుకాక దిగుబడి తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా కౌలు రైతులు కౌలు,సాగు ఖర్చులు రెండింటినీ భరించాల్సి రావడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.

### కరువు మండలంగా ప్రకటించాలి

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాయికోడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.అధికారులు గ్రామాల వారీగా పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి,నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.కౌలు రైతులను కూడా గుర్తించి వారికి తగిన పరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.ఈసారి పత్తి పంటలో తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం ఆదుకుని, తక్షణమే పంట నష్టం అంచనా వేసి పరిహారం ప్రకటించాలని రైతులు వేడుకుంటున్నారు.

# జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇవ్వాలి..

మొదటిపేజీ తరువాయి




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు తమ హక్కుల కోసం వినూత్న రీతిలో గళం వినిపించారు. అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులందరికీ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ... తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజె -143) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 'ఉత్తరాల ఉద్యమం' నిర్వహించారు.టియుడబ్ల్యూజె హెచ్-143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ పిలుపు మేరకు... సంగారెడ్డి పట్టణంలోని గంజ్ మైదానంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఈ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు తాము రోజువారీ ఎదుర్కొంటున్న ఆరోగ్య, సంక్షేమ సమస్యలను పోస్టు కార్డులపై స్పష్టంగా రాశారు. అక్రిడిటేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో మెరుగైన వైద్యం అందేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఈహెచ్ఎస్ స్థానంలో ఈజేహెచ్ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేయాలని కోరుతూ పోస్టు కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపించారు. సమాజానికి ఎల్లవేళలా నిజాలను అందించే జర్నలిస్టుల ప్రాణాలకు, ఆరోగ్యానికి ప్రభుత్వాలు భద్రత కల్పించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయపరమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహం నుంచి నిరసన ప్రదర్శనగా సంగారెడ్డి హెడ్ పోస్ట్ ఆఫీస్‌కు చేరుకుని, ఆ పోస్ట్ కార్డులను పోస్ట్ బాక్స్‌లో వేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీధర్, జిల్లా నాయకులు సీహెచ్ పరశురాం, కరుణాకర్ రెడ్డి, నగేష్, క్రాంతి, రాఘవరెడ్డి, ప్రదీప్, పవన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి



ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా ఎన్నికల సంఘం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, ప్రతి ఓటరు తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు షారుక్ ఖాన్, మహేష్ చౌహాన్, సుబుర్, గోపాల్, కోఆప్షన్ సభ్యులు మొహీత్, మాజీ మండల అధ్యక్షులు తహేర్ అలీ, నాయకులు శంకర్ ముదిరాజ్, సత్యం సెట్ తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం.

మొదటిపేజీ తరువాయి

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయాలని ఆయన నూతన కార్యవర్గానికి సూచించారు.సురేష్ నాయకత్వంలో ప్రెస్ క్లబ్ ముందంజలో ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.నిత్యం వార్తలు వ్రాసే విలేకర్లను కలుపుకుపోవా లన్నారు.సురేష్ నాయకత్వంలోని మండల ప్రెస్ క్లబ్ ముందుకు సాగాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజయ్య,మండల ప్రధాన కార్యదర్శి మొగులయ్య, కోశాధికారి నర్సిములు, సభ్యులు వీరేశం, మహిపాల్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ ఫ్రీ సీటు సాధించిన ఎర్ర సాయి శ్రీ కృతి..
# ..ఆరేళ్ల కుటుంబ సభ్యుల ఘన సన్మానం

## - మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అభినందనలు



**మెదక్ (ప్రజా జ్యోతి)**

మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ తమ్ముడు అరవింద్ గౌడ్ నివాసంలో సంతోషకరమైన వాతావరణం నెలకొంది. ఎర్ర వీరేందర్ - శివ లీల దంపతుల కుమార్తె ఎర్ర సాయి శ్రీ కృతి వైద్య విద్య ప్రవేశాల్లో ఎంబీబీఎస్ ఉచిత సీటు (కేటగిరి-ఏ) సాధించడంతో ఆరేళ్ల కుటుంబ సభ్యులు ఆమెను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మామలు, అత్తలు, పెద్దమ్మలు, పెదనాన్నలు మరియు ఆరేళ్ల కుటుంబ సభ్యులందరూ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ... తమ కోడలు సాయి శ్రీ కృతి ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించడం ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో ఆమె గొప్ప వైద్యురాలిగా ఎదిగి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.



# నాగప్ప మృతి పార్టీకి తీరని లోటు

## ఏడుపాయల మాజీ డైరెక్టర్ నాగప్పకు నివాళి.

## కుటుంబాన్ని పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి.

పాపన్నపేట మండలంలోని ముద్దాపురం గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఏడుపాయల మాజీ డైరెక్టర్ మాలిస్.నాగప్ప అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి





కంఠారెడ్డి.తిరుపతిరెడ్డి ముద్దాపురం గ్రామానికి వెళ్లి నాగప్ప భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. మాలిస్ నాగప్ప పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో ఏడుపాయల మాజీ చైర్మన్లు సాతెల్లి. బాలగౌడ్, పట్లోళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి,పాపన్నపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలీస్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు వడ్ల కుబేరుడు, సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ లు లింగారెడ్డి,శ్రీనాథ్ రావు, ఏడుపాయల మాజీ డైరెక్టర్లు ఆంటోనీ, ప్రభుగౌడ్, గౌరీశంకర్,శ్రీనివాస్ రావు, మంద నాగయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గయ్య, బాబాగౌడ్, అనిల్‌రెడ్డి,బీసా గోపాల్, వినయ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యంరెడ్డి, నాయకులు చంద్రమోహన్‌గౌడ్, కిరణ్‌గౌడ్, గంజి నవీన్, నైముద్దీన్, తలారి సంతోష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాత్మ గాంధీ జయంతి

## - మాత్మ గాంధీ ఆశయాలకు అనుకూలంగా

## ప్రజాస్వామ్యం పరిరక్షణకు

## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మెదక్( ప్రజా జ్యోత)**

పెద్ద శంకరంపేట కట్టెల వెంకటాపూర్ గ్రామంలో ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాత్మ గాంధీ జి సత్యం అహింస ప్రజాస్వామ్యం సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు గాంధీజీ ఆశయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి ఉప సర్పంచ్ స్వరూప నగేష్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్ వార్డు సభ్యులు నరహరి శోభ కృష్ణ లింగం తదితరులు పాల్గొన్నారు.



# జహీరాబాద్ రూరల్ సీఐగా ఎం. నర్సిములు బాధ్యతలు స్వీకరణ

**రాయికోడ్ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):**

జహీరాబాద్ గ్రామీణ వలయాధికారిగా (సీఐ) విధులు నిర్వహిస్తున్న జక్కుల హనుమంతు బదిలీ అయ్యారు. జిల్లా పోలీస్ బాస్ ఉత్తర్వుల మేరకు ఆయనను హైదరాబాద్‌కు వేటింగ్‌లో బదిలీ చేసినట్లు తెలిసింది.గత రెండున్నర సంవత్సరాలకు పైగా జహీరాబాద్ రూరల్ పరిధిలో సీఐగా విధులు నిర్వహించిన ఆయన శుక్రవారం బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు.

**కొత్త సీఐగా ఎం.నర్సిములు**

జహీరాబాద్ రూరల్ సీఐగా ఎం. నర్సింలు శుక్రవారం ఉదయం న్యాల్‌కల్ మండలం హద్నూర్ పోలీస్ స్టేషన్‌లోని సీఐ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.మహబూబ్‌నగర్ జిల్లాలో క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై జహీరాబాద్ రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సీఐ ఎం.నర్సిములు మాట్లాడుతూ.. రూరల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.



# అయ్యా సార్లు మా రోడ్డుకు మోక్షం ఎప్పుడు...

## - కే వెంకటాపూర్ గ్రామస్తుల ఆవేదన- రూ2 కోట్ల 94 లక్షల శంకుస్థాపన రోడ్డు మాత్రం గుంతల మాయం

## - ప్రారంభోత్స శిలాఫలకం మెరుస్తుంది- రోడ్డు మాత్రం అలాగే ఉంది

## - తక్షణమే రోడ్డు పనులు చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్



**మెదక్( ప్రజా జ్యోతి)**

ప్రజా జ్యోతి పెద్ద శంకరంపేట: మెదక్ జిల్లా శంకరంపేట మండలం కే వెంకటాపూర్ గ్రామానికి సంబంధించిన బిటీ రోడ్డు దుస్థిపై గ్రామస్తుల త్రీవ వేదన వ్యక్తం చేస్తున్నారు షీలా పలకపై రూ2 కోట్ల 94 లక్షల నిర్మాణం కు గతం ప్రభుత్వం సాంక్షన్ చెయ్యగా ప్రస్తుతం రహదారి కుందల మాయంగా మారిందని గ్రామస్తులు చెప్తున్నారు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు ఘనంగా జరిగాయి కానీ రోడ్డుపై ప్రయాణం మాత్రం గుంతలు మారాయి రోడ్డుపై పోవాలంటే భయంగా ఉంది వర్షం పడితే నీరు నిలిచిపోతుంది అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి వెళదామంటే ఇబ్బందిగా మారిందని వా పోతున్నారు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రైతులు ప్రతిరోజు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు ప్రస్తుతం ప్రభుత్వం స్పందించి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఎంపీ ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి రోడ్డు పనులు పూర్తి చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# కొండాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

## గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తహసీల్దార్ అశోక్..

**కొండాపూర్ ప్రజా జ్యోతి**



తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన విధానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీజీకి నివాళులర్పించారు.

# గాంధీజీ ఆశయాలే మార్గదర్శకం జోగిపేట కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

**అందోల్, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి):**




జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జోగిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ అనుసరించిన సత్యం, అహింసా మార్గాలను స్మరించుకుంటూ ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సమాజంలో శాంతి, సామరస్యం, సేవాభావాన్ని పెంపొందించేందుకు గాంధీజీ ఆలోచనలు నేటికీ స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), పట్టణ అధ్యక్షుడు డాకూరు వెంకటేశం, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనసాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

## గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ రామ్‌చందర్‌రెడ్డి, కార్యదర్శి స్వాతి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**



మనసాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామ్‌చందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వాతి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

**ఈ సందర్భంగా సర్పంచ్ రామ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ..**

మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల్లో ఐక్యత, శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

**పంచాయతీ కార్యదర్శి స్వాతి మాట్లాడుతూ..**

గాంధీజీ ఆశయాలు నేటి తరానికి ఎంతో అవసరమని అన్నారు. సత్యం, అహింస, పరిశుభ్రత వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో పాటించాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, అభివృద్ధి చెందిన గ్రామాలను నిర్మించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివశంకర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మాజీ ఉపసర్పంచ్ మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ బందయ్య, వార్డు సభ్యులు రామచంద్రయ్య , రామ గౌడ్, నాగేష్, అంగన్వాడి టీచర్లు శ్రీలత, అండాలు ద్వాక్రా మహిళా సంఘల మహిళలు విజయలక్ష్మి, నిర్మలా, ఆశ వర్కర్ లక్ష్మమ్మ, మాజీ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**రాయికోడ్ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుభాష్ రెడ్డి, రవీందర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

## - మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

## - ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:**
ప్రజా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ అవసరమైన వర్గాలకు అండగా నిలవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆయన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని, ఎండ, వానలను లెక్కచేయకుండా పనిచేస్తున్న వారి సేవలు అభినందనీయమని అన్నారు. కార్మికులకు దుస్తులు అందించిన లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్, కౌన్సిలర్లు మహేష్ చౌహాన్, సుబుర్, గోపాల్, కోఆప్షన్ సభ్యులు మొహిత్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్, పాండురంగ రెడ్డి, అబ్రార్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - ఉచిత మెగా వైద్య, మహా రక్తదాన శిబిరంలో

## - ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి








**నారాయణఖేడ్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:**
ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, దివంగత మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బాలాజీ అనురాధ ఆసుపత్రి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు, చూపిన ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే దివంగత మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి జయంతి సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టణంలోని బాలాజీ అనురాధ ఆసుపత్రి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, వైద్య సలహాలు



అందించడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండేందుకు రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బాలాజీ అనురాధ హాస్పిటల్ యాజమాన్యానికి, లయన్స్ క్లబ్ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఇలాంటి సామాజిక సేవా



కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, బాలాజీ అనురాధ హాస్పిటల్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి, వైద్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రక్తదాతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్‌లో ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం – అంబేద్కర్ భవన్ వద్ద కేవీపీఎస్ జెండా ఆవిష్కరణ

**నారాయణఖేడ్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:**

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ అంబేద్కర్ భవన్ వద్ద శుక్రవారం కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొటారి నర్సింలు మాట్లాడుతూ.. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలుగు రాష్ట్రాల్లో దళితుల సమస్యల పరిష్కారం, ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో ఏర్పడిందన్నారు. కేవీపీఎస్ ఆవిర్భావం అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో దళితులపై కొనసాగుతున్న అంటరానితనం, కుల వివక్ష తదితర వివక్ష రూపాలపై సర్వేలు నిర్వహించి, వాటిని వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిందన్నారు. ప్రభుత్వాలు స్పందించని సందర్భాల్లో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించడంతో జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. కేవీపీఎస్ భాగస్వామ్యంతో జస్టిస్ పున్నయ్య కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి దళితులు ఎదుర్కొంటున్న వివక్ష రూపాలను పరిశీలించిందని, వాటి నిర్మూలనకు 104 సిఫారసులను అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసిందని పేర్కొన్నారు. అయితే ఆ సిఫారసుల అమలులో ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపించిందని, కొద్దిపాటి సిఫారసులు మాత్రమే అమలవుతున్నాయని అన్నారు. కేవీపీఎస్ ఆవిర్భావం నుంచి దళితుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని, జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు, ఎస్సీఎస్టీ ఉప ప్రణాళిక చట్టం, దళితులకు స్మశానవాటికల నిర్మాణానికి సంబంధించిన 1235 జీవో వంటి అంశాల్లో ఉద్యమాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ దళితులకు రాజ్యాంగ హక్కులు నిరాకరించబడినా కేవీపీఎస్ వారి పక్షాన నిలబడి అన్యాయాలను ప్రశ్నిస్తోందన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగపరంగా దళితులకు అందాల్సిన హక్కులు, చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో ఉద్యమాలను బలోపేతం చేసి దళితులు, బహుజనులు హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని




ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. పండరి, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు బి. కన్షీరాం, అంబేద్కర్ పూలే సేవా సమితి డివిజన్ అధ్యక్షులు ఎస్. నర్సింలు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం యువజన అధ్యక్షులు సంతోష్, సీఐటీయూ జిల్లా నాయకులు రమేష్, మైనారిటీ సంఘం డివిజన్ అధ్యక్షులు మనోద్దీన్ కుర్షిత్, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఎస్. గణపతి, అరుణ్, గౌతం, రామప్ప, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడికుందలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

## అహింసా మార్గంలో గాంధీజీ చూపిన బాటలో నడవాలని పిలుపు






**వట్పల్లిఅక్టోబర్ 02, (ప్రజా జ్యోతి):**

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యం, అహింస, నిరాడంబరత, సంకల్పబలం వంటి విలువలను గాంధీజీ తన జీవితంలో ఆచరించి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని సర్పంచ్ చంద్రకళ పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చరణ్‌రాజ్, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్‌రావు, మాజీ ఎంపీటీసీ శంకరప్ప, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ సంగమేశ్వర్, డీలర్ బేతయ్య, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

**వట్పల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు**

లయన్స్ క్లబ్ ఆఫ్ వట్‌పల్లి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన సత్యం, అహింసా మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని క్లబ్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సిద్దేశ్వర్, కార్యదర్శి కచూర్‌రావు, ట్రెజరర్ వెంకట్ పాటిల్, డీసీ సభ్యులు పెద్దన్న, మొయినొద్దీన్, సభ్యులు వైద్యసాగర్, మధు, శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌రావు, దిగంబర్‌రావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అహింసా మార్గంలో స్వాతంత్ర్య స్ఫూర్తి.. గాంధీజీ ఆశయాలే ఆదర్శం

## - జోగిపేట మధ్యరంగంలో మహాత్మునికి బీఆర్ఎస్ నాయకుల ఘన నివాళి



**అందోల్, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి):**

అహింసనే ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మాగాంధీ అందించిన నాయకత్వం చిరస్మరణీయమని బీఆర్ఎస్ నాయకులు కొనియాడారు. గాంధీజీ 157వ జయంతిని పురస్కరించుకుని జోగిపేట పట్టణంలోని చారిత్రక మధ్యరంగం (క్లాక్ టవర్) వద్ద ఉన్న పాలరాతి మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి. నాగభూషణం మాట్లా డుతూ.. అహింస, సత్యాగ్రహ మార్గాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ పోషించిన పాత్రను దేశ ప్రజలు ఎప్పటికీ మరువరాదన్నారు. గ్రామ స్వరాజ్యమే దేశాభివృద్ధికి వెన్నెముక అని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్య సాధన, గ్రామాల అభివృద్ధి, సామాజిక సమానత్వం వంటి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని నాయకులు పిలుపు నిచ్చారు. మహాత్ముని సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో చాపల వెంకటేశం, సార శ్రీధర్, బిర్ల శంకర్, కరుణాకర్, సటికే రాజు, ఆకుల శంకర్, పల్లె వెంకట రమణ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ..
## ఉపాధి హామీ పథకంతో గ్రామాభివృద్ధికి ప్రణాళికలు..
## నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు, మ్యాజిక్ సోక్ పిట్లు నిర్మించాలి..





**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు జిల్లా ఏపీడీ రాజు, ఏపీవో వీరప్ప, ఈసీ గణేష్, టీఏ సాయిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వీబీజీ రామ్‌జీ కార్యక్రమంలో భాగంగా సుమారు 375 రకాల పనులను గుర్తించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టవచ్చని వివరించారు. రాబోయే తరాలకు నీటిని సంరక్షించేందుకు గ్రామంలో ఇంకుడు గుంతలు, మ్యాజిక్ సోక్ పిట్లు వంటి నీటి సంరక్షణ నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. అలాగే గ్రామ రిసోర్స్ మ్యాప్, సోషల్ మ్యాప్‌లను రూపొందించి గ్రామంలో ఎక్కడెక్కడ బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేయాలో గుర్తించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు గ్రీన్ పాయింట్లను ఏర్పాటు చేసి గ్రామాన్ని జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను గ్రామసభలో గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. నీటి సంరక్షణ, పచ్చదనం, ఉపాధి కల్పనకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజలింగం, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రియాంక నర్సింలు, వార్డు సభ్యులు మన్నె ఎల్లయ్య, గొల్ల శ్రీకాంత్, బంటు సత్యనారాయణ, ఆస్మా బేగం, అన్వర్ భాష, నవనీత, వీరారెడ్డి, గోసుల శ్రీకాంత్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకానికి 12 ఏళ్లు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**కల్హేర్ , అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచేలా కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేశారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అనేక పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12వ వార్డులో వీధి దీపాల ఏర్పాటు

## - ప్రజల సౌకర్యార్థం వీధి దీపాలు ఏర్పాటు చేసిన కౌన్సిలర్ షారుక్ ఖాన్

**నారాయణఖేడ్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:**

నారాయణఖేడ్ పట్టణంలోని 12వ వార్డులో ప్రజల సౌకర్యార్థం వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు వార్డు కౌన్సిలర్ షారుక్ ఖాన్ తెలిపారు. వార్డులో చీకటి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షారుక్ ఖాన్ మాట్లాడుతూ.. వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యానికి వీధి దీపాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. వార్డులో మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీధి దీపాల ఏర్పాటు పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ షారుక్ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





# పోతుల బోడ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**వట్పల్లి అక్టోబర్ 2 ప్రజా జ్యోతి**

వట్పల్లిమండల్ పోతుల బోడ గ్రామంలో అందులో భాగంగా నేడు గౌరవ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం, వట్‌పల్లి మండలం పోతులబొగుడ గ్రామంలో మండల అధ్యక్షులు విశ్వాస్ గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ కచూర్ రావు , మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు అభిబు డీలర్ విజయ్ ఉప సర్పంచ్ దత్తు వార్డు నెంబరు. పెంటయ్య నాగరాజు రుక్కుమ్దీన్. వివిధ కుల సంఘాల నాయకులు, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# టీడబ్ల్యూజేఎఫ్ నారాయణఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా యం.ఏ. ఖైసర్

## - మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక..
## జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కృషి

**కల్హేర్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి :**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నారాయణఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా యం.ఏ. ఖైసర్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నారాయణఖేడ్ పట్టణంలోని విశ్వకర్మ భవన్‌లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభలో రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి. రామచంద్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన యం.ఏ. ఖైసర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో మూడోసారి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఫెడరేషన్ నాయకులు, సభ్యులకు యం.ఏ. ఖైసర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం కోసం నూతన కార్యవర్గంతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు.



## అనారోగ్యంతో ఉన్న వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**కల్హేర్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:**

కల్హేర్ మండలం మిర్కన్‌పేట్ గ్రామానికి చెందిన బొక్క పెద్ద కిష్టయ్య, ముప్పిడి సాయిలు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం వారు ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి శుక్రవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాజు, నాందేవ్, వార్డు సభ్యులు ప్రవీణ్, భీమయ్య, అంజయ్య, నాయకులు అన్నారావు, మాల్గొండ, బలరాం, బీరుగొండ తదితరులు పాల్గొన్నారు.



## సదాశివపేటలో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతులు

## మహిళల ఆర్థిక సాధికారతే రోటరీ క్లబ్ లక్ష్యం





**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

సదాశివపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సమరయోధుల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్తా మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా పరిపుష్టి చేయడమే రోటరీ క్లబ్ ముఖ్య లక్ష్యమని, అందుకోసం అవసరమైన పూర్తి చేయూతను అందిస్తామని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధికి కుటుంబ ప్రగతి ఎంతో ముఖ్యమని, ఆ కుటుంబ వ్యవస్థకు మూలస్తంభమైన మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే సమాజం బాగుపడుతుందని క్లబ్ కార్యదర్శి మఠం రాచన్న స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను అందజేశారు. అలాగే, రజక వృత్తిపై ఆధారపడిన మహిళల ఉపాధిని సులభతరం చేసేందుకు నూతన సాంకేతికతతో కూడిన ఐరన్ బాక్సులను పంపిణీ చేశారు. ఇదే వేదికపై "ఉత్తమ ఉపాధ్యాయురాలు" అవార్డు గ్రహీత, రోటరీ క్లబ్ సభ్యురాలు గడీల అన్నపూర్ణను క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వేణుగోపాల్ ముంద్రా, అధ్యక్షులు వినోద్ కుమార్, క్లబ్ డైరెక్టర్లు, శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్ తో పాటు మహిళా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుట్టిందంటే.. ఇంటికే కాదు గ్రామానికీ పండుగ

### - ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కన్సాన్‌పల్లి సర్పంచ్ సునీత మహిపాల్..

### - ముగ్గురు కుటుంబాలకు రూ.3 వేల చొప్పున కానుక







**అందోల్, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి):**

ఆడపిల్ల పుట్టడాన్ని భారంగా కాకుండా.. ఇంటి మహాలక్ష్మి అడుగుపెట్టిన శుభవేళగా భావించాలనే సందేశాన్ని కన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ సునీత మహిపాల్ ఆచరణలో చూపించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఇటీవల ఆడపిల్లలు జన్మనిచ్చిన మూడు కుటుంబాలకు రూ.3 వేల చొప్పున 'ఆడబిడ్డ కానుక' అందజేశారు. గ్రామానికి చెందిన రామన్నగారి సతయ్యానాగమణి, దేవునూరి అర్జున్‌కిష్టమ్మ, కర్రే ఎల్లప్పమల్లమ్మ దంపతులకు సర్పంచ్ సునీత మహిపాల్ స్వయంగా నగదు అందించి అభినందించారు. ఆడపిల్ల జన్మించిన ప్రతి కుటుంబాన్ని ప్రోత్స హించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడం ద్వారా సర్పంచ్ తన హామీని నిలబెట్టుకున్నారనే అభిప్రాయం గ్రామస్థుల్లో వ్యక్తమవుతోంది. ఆడపిల్లల జననాన్ని ప్రోత్సహిస్తూ, బాలికల పట్ల సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించేందుకు గ్రామస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు.

## మహాత్మ గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**లికల్హేర్. 2.అక్టోబర్. ప్రజా జ్యోతి.**

మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను కల్హేర్ మండలంలోని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోడి గంగారాం మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, అంటరానితనం, అస్పృశ్యతను వీడి సమానత్వంతో జీవించాలని అన్నారు. దేశ రక్షణలో జవాన్లతో పాటు దేశ సుసంపన్నతలో రైతుల పాత్ర కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన 'జై జవాన్.. జై కిసాన్' నినాదం స్ఫూర్తిగా దేశ సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువ నాయకుడు ఉపసర్పంచ్ పి మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ చూపిన సన్మార్గంలో నడిచే దేశానికి సేవ చేయాలనే తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణాచారి ఆధ్వర్యంలో దేశాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఘనంగా గాంధీ జయంతి





**మునిపల్లి అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):-**

మునిపల్లి మండలంలోని బుసారెడ్డి పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహ దాత మాజీ ఉపసర్పంచ్ గడిల రమేష్ తో కలిసి మహాత్మునికి నివాళు లర్పించిన సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం సీనియర్ నాయకులు బండారి పాండు కురుమ ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పడకంటి ఆఫీస్, కుమ్మరి చంద్రమౌళి, మాజీ వార్డు మెంబర్లు పడమటి కుమార్, గాజుల నవీన్, పడకంటి మైముద్, గ్రామ కురుమ సంఘం యువ నాయకులు లాడే అడివయ్యా, పెద్దపురం శ్రీనివాస్, చింతలపల్లి మొగులయ్య, గ్రామ పెద్దలు మహమ్మద్ రషీద్, సాబా శివుడు,తలారి రామయ్య, కమ్మరి రాజు, పడమటి మాణిక్యం, కుమ్మరి లక్ష్మణ్, పడకంటి మోగులాన్ సాబ్, చాకలి పెంటయ్య, పడకంటి మొహమ్మద్ తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ కి నివాళులర్పించారు.

---

# ఇంటి స్థలాలు,హెల్త్ కార్డులు మంజూరు చేయాలి.

## జిల్లా అధ్యక్షులు యాదగిరి, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సురేష్

**మునిపల్లి,అక్టోబరు 2(ప్రజాజ్యోతి):**

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని మునిపల్లి మండల అధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు.గాంధీ జయంతి సందర్భంగా జాతీయ జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి మునిపల్లి మండల జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, మీడియా సిబ్బంది, వార్తా సంస్థలను దాడులు, బెదిరింపులు, అణచివేత నుంచి రక్షించేందుకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలని కోరారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ఉద్యోగులకు పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు అందించేందుకు కొత్త వేతన బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని,మునిపల్లి మండలంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు స్థలం ఇవ్వాలని కోరారు.జర్నలిస్టులకు తక్షణమే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ కార్డులు అందని అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు జారీ చేయాలని పేర్కొన్నారు.జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వాలు స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ టీ.అంజయ్య,మండల ప్రధాన కార్యదర్శి మొగులయ్య, నర్సిములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

